# రామంబాబాయి




పట్నం పడమట శివార్లలో ఉంది. పురపాలకసంఘం వారి రహదారి బంగళా ఆ బంగళావరకూ ఉదయం లేవగానే వెళ్ళి రావడంతో నా దినచర్య మొదలౌతుంది

బంగళాకి కాస్త ముందురోడ్డు ప్రక్కన ఓ పెద్ద చింతచెట్టు ఉంది ఆ చెట్టుక్రింద రెండు రోజులుగా ఒక మనిషి కూచుని అట్ట ముక్కలు కత్తిరిస్తూ కనబడుతున్నాడు

నేనతన్ని గమనించినా అతని ముఖం తేరిపార మూడవరోజు కాని చూడలేదు

మొదటిరోజు ఎవడో బిచ్చగాడనుకున్నాను రెండవరోజు పిచ్చివాడనుకున్నాను కొద్ది సెకండ్లపాటే అతన్ని చూశానేమో అంత కంటె మరేం ఊహించలేకపోయాను మూడవరోజు అతను వెదురు పుల్లలు చీరుతుండడమూ చూశాను ఆతని పక్క ఒక పెద్దసంచి ఉంది.

బజారుకు పాపకు తీసుకుని వెళ్ళడానికి కావలసినవి కొన్నాను తిరిగి వచ్చేస్తూవుంటే సైకిల్ క్యారియర్‌మీద కూచున్న పాప నన్ను పిలిచింది.

"ఆ బొమ్మకొనరూ! ఎంతో ఉండదు. ఓ పావలా ఉంటుదేమో!"

పిల్లలకి కూడా ఈ రోజుల్లో ఏ వస్తువు ఎంత ఖరీదు ఉంటుం తెలుస్తోంది నా కయితే...అసలు ఆ రోజుల్లో మా వయసువాళ రికీ ఈ రోజుల్లో పాప వయసులో ఏమీ తెలిసేది కాదు.

సైకిలు దిగి వెనక్కి వెళ్లాను.

ఆ బొమ్మలమ్మే అతన్ని ఎక్కడో చూసినట్టనిపించింది

"తాతా! ఈబొమ్మ ఎంత?"

నా ఆలోచనలో నేనుండగా పాప అతన్నడిగింది

"బావుందామ్మా?! ఇంద।" అంటూ అతను బొమ్మన దాన్ని పాపచేతి కందించాడు.

-రక్కున జ్ఞాపకం వచ్చింది రహదారి బంగళా ముం చింతచెట్టు క్రింద ఆసామీని నేను చూసిన విషయం

"నాన్న! డబ్బులు!"

నేనతని ముఖం వంకచూస్తూ ఉంటే పాపాయి నాచెయ్యి ప కొని లాగింది.

"ఎంతయ్యా అది?"-నేనతని కళ్లలోకి చూస్తూ అడిగాన అతని ముఖంలో ఏదో ఆనందం. ఇవ్వక్కరలేదు బాబు!" అనేశా తను "ఏది పాపా..." దాని బుగ్గమీద చెయ్యివెయ్యబోయాడ అది చటుక్కున ముందుకు పారిపోయింది అతన్ని తప్పించుకు

నసతనికి పావలా అందించి ముందుకు నడిచాను. సైకిలెక్కి- తుతూఉంటే వెనక నుంచి పాప బొమ్మతో ఆడుకుంటోంది. మాశారా ఎంతబాగా చేతులు, కాళ్లు, ఊపుతుందో..." వెదురుపుల్లకు ట్టలు కత్తిరించిన కాళ్లూ, చేతులు. ముఖమూ దారంతో కట్టిన బొమ్మను డిస్తోంది. వెనక్కి తిరిగి చూశాను. ముచ్చటగా భంగిమలు పెడు గాంది బొమ్మ.

ఏదోజ్ఞాపకం వచ్చింది. సైకిలుకంటె వందవేల రెట్ల వేగంతో ామనసు గతంలోకి పరిగెడుతోంది.

నేను ఆమనిషిని చూశాను... ఎక్కడో.. ఎప్పుడో మనసు దుకుతోంది. గుర్తుకి రావడంలేదు...

రాత్రి సగం నిద్రలో చటుక్కున మెలకువవచ్చింది.

అతను రామంబాబాయి... నిస్సందేహంగా రామంబాబాయే ! య్మాటికీ రామంబాబాయే.

రామం బాబాయి పెద్ద లాయరుకదా . మరి ఇలా ... ? ా ఆలోచన తెగకుండా తీగ సాగిపోయింది. కేవలం మనిషిని పోలిన నిషేమో !

నాలుగున్నరకే బాహ్యానికి బయలుదేర బోయాను.

"టైమెంతయిందండీ, ఇంత తొందరగా లేచిపోయారు ?" ంటూ పక్కకి తిరిగి పడుకుంది నా భార్య. మంచి నిద్రలో ఉన్న ాప ఆమె మీద చెయ్యి పడేసింది.

నా ఆత్రంలో నేను బయలుదేరితే మాత్రం అతను ఇంకా క్కడే వుంటాడని ఏం నమ్మకం ? నాకు కించిత్ సిగ్గనిపించింది.

ఒక వేళ అతను అక్కడే ఉన్నా నిద్రపోతూ ఉండడూ ? ా భార్యకు మెలకువ వచ్చేసింది. నా పచార్లు ఆపి చెప్పాను ! నేను హ రామం బాబాయిని చూడటానికి వెళుతున్నా !"

"ఎవరండీ ఆయన, నేనెప్పుడూ చూడలేదే !"

"నాకు పన్నెండేళ్లు ఉంటాయేమో ... మా బీదరికం నీకు తెలి యదులే ... నాన్న న్యూస్‌పేపర్లు పంచేవాడు ... రెండోపూట అన్నం ండేదికాదు ...మా ఇంటికి ఆప్యాయంగావచ్చే చుట్టం రామం బాబాయే వదినా' అంటూ అమ్మను ఆప్యాయంగా పిలుస్తూ వచ్చేవాడు నాన్నకి ాబాయంటే చాలా అభిమానం . . వచ్చినప్పుడల్లా మా ఇంటిల్లిపాదికీ పేరుపేరునా ఏదో ఒకటి తెచ్చేవాడు ... తలచుకుంటే గగుర్పొడు స్తుంది శరీరం... ఆ అభిమానం . . ఆ ఆత్మీయత .. అమ్మ మా చ్చే గంజినీళ్లే అతడికి ఇచ్చినా ఎంతో మమతతో తీసుకునేవాడు. ాబాయికి నేనంటే ఎంతముద్దో చెప్పలేం ... మవ్వూ నేనూ ఇప్పుడు ాపని అంతముద్దు చెయ్యటం లేదేమో !"

"మరి ఆయనను ఇంటికి తీసుకువస్తారా ?"

—నేను ఒక్క-క్షణం మౌనంగా ఉండిపోయాను. తీసుకువస్తా, తీసుకువచ్చి తీరుతా! ...నేనూ నలుగురిలోనూ పడ్డానని, నాకుభార్యా ఉద్యోగమూ, సైకిలూ, సంసారమూ ఉన్నాయని బాబాయికి చెప్తా !"

ఐదున్నరవుతుండగా వడివడిగా బయలుదేరాను.

—చెట్టుక్రింద మనిషిలేడు. సంచిమాత్రం ఉంది. అతనికోసం నిరీక్షిస్తూ అక్కడవున్న సిమ్మెంటు దిమ్మమీద కూచున్నాను.

అతను వచ్చాడు ... నన్ను పట్టించుకోకుండా తన సంచివద్ద కూలబడి అందులోనుంచి అట్టముక్కలు బయటకు తీస్తున్నాడు

"రామంబాబాయ్ !" అని పిలిచాను అతను ఉలిక్కిపడడం గమనించాను.

"మూడు రోజుల క్రిందట మిమ్మల్ని చూశాను .... నాకు పది పన్నెండేళ్ల వయసున్నప్పుడు మా ఇంటికి వస్తూ ఉండేవారు .... చెల్లాయినీ నన్నూ ముద్దు చేసేవారు .... నాకు ఎన్నోకథలు చెబుతూ ఉండేవారు...మీరు వచ్చివెళ్ళినప్పుడల్లా మీగురించి నెలల తరబడి ఇంట్లో చెప్పుకుంటూ ఉండేవాళ్లం, మీ ఊసులు, మీ కబుర్లు, మీ కథలు...."

నా మాటలు వినబడుతున్నాయో లేదో అన్నట్టు అతను అట్ట ముక్కలు కత్తిరిస్తూనే వున్నాడు. నామాటలు నేను కొనసాగించాను ...." నేను బాబాయ్ ! శేషావతారంగారబ్బాయిని. .. గుడివాడ నన్ను గుర్తుపట్టలేదూ ?"

"ఓహ్ !" అతను నావంక తేరిపారచూశాడు. "బాబాయ్ నువ్ ఆరోజుల్లో ఎంత అందంగా, హుందాగా, ఉండేవాడివో... నువ్ ఎప్పటికయినా పెద్ద జడ్జీ వైపోతావని నాన్నగారు అంటుండేవారు., బాబాయ్, ఇదేమిటి బాబాయ్... నాగొంతు వణికింది.

అతను చిన్న చిరునవ్వు నవ్వాడు.

"మనమంతా పసిపిల్ల వాళ్ళమైపోతే!?"

''అదెలా బాబాయ్ ! వయస్సును ఆపగలమా ?"

''బాబాయ్ ఎవరో, ఏమిటో ! నువ్వంటున్న జడ్జీగారెవరో; నా మానాన్న నన్ను ఏదిలెయ్ !"

వెదురు పుల్లలు చీరుతూ అన్నాడు.

"బాబాయ్ ! నువ్ మువ్మాటికి బాబాయివే...నేను నిన్ను ప్రశ్నలు వెయ్యను. నువ్ ఏంచేసినా నేను ఏమీ అనను. నా భార్యనీ పిల్లలనీ చూద్దువుగానిరా... నీకు పిల్లలంటే ఎంత గారామో నాకు తెలుసు.. రామంబాబాయంటే తెలియని పిల్లలెవరూ మన కుటుంబా

లేఖో ఆరోజుల్లోలేదు. నువ్వంటే అందరికీ అభిమానమే. బాబాయ్ నువ్ హైదరాబాదులో ప్రాక్టీస్ చేసేవాడివి కదూ !"

"మనిషిని పోలిన మనిషి వుండడం కద్దు. నేనేమిటి, తమ రేమిటి, జడ్జీఏమిటి...నువ్ నాతో ఈ చెట్టుక్రింద ...రోడ్డు పక్క మాటాడుతూ ఉంటే నీ గురించి ఏవరైనా ఏమనుకుంటారు? ఇప్ప టికే నేను దొంగనని ప్రజలలో అప్పుడప్పుడూ అనుమానం కలుగు తూనే ఉంది. వెళ్లిరా బాబూ !"

అతను మరి నా వంక చూడలేదు.

ఎంతో డబ్బుఉండి, ఎంతో చదువుకుని, మంచి కుటుంబంలో పుట్టిన రామంబాబాయి, బికారిలా ఇలా బొమ్మలు చేసుకుంటూ.... ఏమిటి కారణమో ! మనిషి చదువుకున్నవాడిలా ఏ మాత్రమూ తెలియడానికి అవకాశం లేకుండా – గడ్డమూ మీసాలూ, తైలసంస్కా రం లేని జుట్టూ – ఈ తమిళ దేశంనుంచి బిక్షాటనకై ఆంధ్ర ప్రాంతం వచ్చిన సాధువులా విభూతి పిండికట్లూ, నుదుటన తెల్లబొట్టూ సహజావబోధంలా తప్ప మరోలా గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉన్నాడు. నేను వచ్చేస్తుంటే అతను నా వంక చూడలేదు.

ఇంటికివచ్చి నా భార్యతో బాబాయి గురించి చెప్పాను. నాచిన్న తనంలో బాబాయంటే నాకెంతప్రాణమో, మేమంటే బాబాయికి ఎంత గౌరమోచెప్పాను

"మరి అయన్ను తీసుకొచ్చారుకారేం?" అమాయకంగా అడిగింది.

–"పాపాయిని తయారు చెయ్యి, పదినిముషాలలో బయలుదేరి వెళతా !" అన్నాను.

పాపాయిని సైకిలు ముందు కూచోపెట్టుకొని హోటల్‌లో టిఫిన్‌లు పొట్లాలు కట్టించి బంగళా దగ్గరకొచ్చాను

"పాపా, ఆయనెవరో తెలుసా?"

"నిన్న బొమ్మ... "

"ఈపొట్లాలు ఆయనకియ్యి... వెళ్లు !"

"నాకుభయం !"

నాకు కళ్లవెంట నీళ్లొచ్చాయి. రామంబాబాయంటే పిల్లలకు భయమా ?

బాబాయి ఎందుకిలా అయిపోయాడు. ఎవరినడిగి తెలుసు కోవాలి. తనేమో చుట్టాలందరికీ దూరంగా వచ్చేశాడు.

"వెళ్లమ్మా, వెళ్లు !" నేను దూరంనుంచి, ఆయన్ను చ చెప్పాను.

"నేవెళ్లను. "

నిజమే - ఆయన ఇప్పుడు ఒక బికారిలా ఉన్నాడు. ముందు మెదిలే బాబాయే అయితే పాప తనంతటతనే వెళ్లేది

నేనే ముందుకు నడిచాను.

"బాబాయ్ ! ఇది నాకూతురు.. "

బాబాయి తను తీస్తున్న కూనిరాగం ఆపేశాడు.

"నా బొమ్మ విరిగిపోయింది !"

"ఇంద మరోటి... ఇంకోటి కావాలా ?"

బాబాయి కళ్ళలోకి వెలుగు వచ్చింది.

పాప రెండు చేతులలో రెండు బొమ్మలున్నాయి. బాబాయి వెలుగులు విరజిమ్ముతున్నాయి.

"పాపా ఈ పలహారం ఆయనకు..."

"నువ్వే ఇయ్యి"

"పలహారం తెచ్చా బాబాయ్ ! తీసుకో...పాప నీ కోసమ

బాబాయి తీసుకున్నాడు.

అతను తింటుంటే చూస్తున్నప్పుడు నేనే పొరపడ్డానేమో, పించింది. నిజంగా చదువుకున్నాడా ? నిజంగా లాయరో జడ్జిం అయితే ఇలా

పలహారం ముగించి ఆకులు పారేశాడాయన.

"మిమ్మల్ని ప్రశ్నలు వెయ్యనని మాట యిస్తున్నా ఇదొక్కటేప్రశ్నే..మీరు నిజంగా రామంబాబాయి కదూ !"

పెద్దపెట్టున నవ్వాడాయన.

"నీకు మాట నిలకడలేదబ్బాయ్... అడగనంటూనే మొద వాక్యం ప్రశ్న.."

"అంటే నా ఉద్దేశ్యం ?"

"నీ ఉద్దేశ్యం ఎవరికి్కావాలి... దేవుడిమీద ప్రమాణం చే నిజమే చెబుతున్నా అని మొదటివాక్యమే అబద్ధం చెప్పడమా?

"బాబాయ్ ! నువ్ లాయర్‌వే ...నువ్ బాబాయ్‌వే. "

ఆయన మరి నన్ను పట్టించు కోలేదు.

"నీ పేరేమిటి పాపా ?"

పాప సమాధానం చెప్పలేదు,

"ఇదేంన్యాయం బాబాయ్ ! పాపరమ్మంటోంది. మాతోరావూ?

"నేను ఈ అవతారంలో... సిఇంటికి... రోడ్డుమీద బికారిని. సరూ నీగురించి ఏమనుకుంటారు.."

- నేను అవాక్కయి పోయాను.

"అంటే నువ్ బాబాయివే నన్నమాట!"

"మనిషి - తనమీద తనకి నమ్మకం ఉన్నమనిషి - వెయ్యాల్సిన నకాదు. దీక్షాబద్ధమైన న్యాయవ్యవస్థ అంటే - ఆదేకమిటెడ్ సియరీ - అంటే ఏమిటనుకున్నావ్. మనిషిగా న్యాయమూర్తికి మీద నమ్మకం కుదరాలి ఋజువర్తన మీద నమ్మకం ఉండాలి. గాదీక్ష మీద విశ్వాసం ఉండాలి.. తీర్పు గుండెలోనుండి రావాలి. దం మెదడులోనుంచి కాదు.. తను భగవంతుడవగలగాలి.."

ఆయన కళ్లలో ఏదోఆందోళన నీడలు ముసురు కుంటున్నాయి. కంతా అయో మయంగా ఉంది

ఆకాశం నలుమూలలా మబ్బులు కమ్ముకు వస్తుంటే చీకటయి కున్నట్టు ఆయన ముఖంలో నల్లని నీడలు.

- "బాబాయ్, నువ్ ఎందుకిలా అయిపోయావ్ ?"

"మాటమీద నిలబడలేని వాడివి అయినా నేనే న్యాయ మూర్తినీ అనుమానితుడినీ కాకూడదు పాపా. బొమ్మ బాగుందా?"

పాపాయి బొమ్మతో ఆడుకుంటోంది

బాబాయ్! నీ కుటుంబం..." ప్రశ్న నేను సగంలోనే గాయించుకున్నాను

ఆనందం కేవలం మానసికం.. అనుభౌతికం. నాచుట్టూ న్న మనుషులందరూ నా కుటుంబంకదూ' నన్ను పిచ్చివాడన్నారు. ఒకటీ ఒకటీ వదిలేస్తూ నిరంతరమైన ఆనందానికి చేరువవు న్నాను.. కూడబెట్టడంలో ఆనందం లేదు. త్యాగం ఉంది... మత్వంలో ఆనందంలేదు తన్మయత్వంలో ఉంది తృప్తి నాకు నా అనే ళ్లు లేరనీ - సుఖం లేదనీ అనుకుంటే అది నీ దృష్టిదోషం ... నా గ్లోమాడు .... అందరూ నావాళ్లే ... కోరికలు లేకపోవడమే ప్తికి సోపానం నాగరికత కాలక్రమేణా అభివృద్ధి చెందుతుందను ంటున్నామా ?"

"అవును."

"నాగరికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ వివక్ష పెరుగుతోంని మా.."

"అవును..."

"అంటే నేటి సమాజం ప్రాచీన సమాజం కంటె న్యాయ వ్యవస్థలో ముందంజ వేసిందనే కదూ...."

"అవును."

"గౌతముడెప్పటివాడు ?"

"క్రీస్తుపూర్వం. నాకు తేదీ జ్ఞాపకం లేదు ..."

"అడవికి పోయిన గౌతముడిని రాజు ఎందుకు బంధించలేదు?"

"అతని జీవనమార్గం అతను ఎంపిక చేసికొనే ప్రాథమిక హక్కు ఆయనకు ఉందనేమో!"

పెద్ద రాజ్యాంగ కర్తలా చెప్పాను

"బాగుంది .... నన్ను ఇప్పుడు ఇక్కడ

ఎరస్టు చెయ్యాలనుకునేవారూ ఉన్నారు.. అనుమానం మన ఊపిరి.. నేనొక సంఘటన చెబుతావిను..నిందితుడిమీద క్రింది కోర్టులో విచారణ జరిగింది. అతను ఇల్లూ వాకిలీ లేనివాడు .సదా తిరిగే దేశదిమ్మరి. కాని నిజానికి ఆస్తీ, అంతస్తూ ఉన్నవాడు.. ఎవరినో ఎందుకో మోసగించాలని బికారిలా ..రోడ్డు ప్రక్క..విచారణ మీద తెలిసిన దేమంటే అతనొక ధనవంతుడు. సర్వసంగపరిత్యాగం చేసి...అతనిమీద నేరమేమీ చేసినట్టు అభియోగంలేదు. అతను తప్పి పోయినట్లు ఎక్కడా ఫిర్యాదు నమోదు కాలేదు. అతని సంచిలో చెక్ బుక్ అతని నిజనామాన్ని బయట పెట్టింది. అనుమానానికి అదే దారి తీసిందనుకో .. మందలింపుతో - కోర్టులేచేవరకూ శిక్షతో అతన్ని పంపించడం జరిగింది అపీలు నేను చేశాను. శిక్షఎంతని కాదు - అసలు శిక్షఎందుకని అతని వాదన జడ్జీగారు విచారణ చేశారు.... ఇతరుల హక్కులకు భంగం వాటిల్లకుండా తన హక్కులను అనుభ వించడంతో న్యాయవిరుద్ధంకాని, చట్టవిరుద్ధంకాని, ధర్మవిరుద్ధంకాని ఏదీలేదని వాదించాను. క్రిందకోర్టు అతనికి వేసిన శిక్షనురద్దుచేసి - శిక్షవేసినందుకు అభిశంసనురాసి అతన్ని కోర్టువారు నిర్దోషిగా నిర్ణ యించారు... ఆ నిర్దోషి నాకు మార్గదర్శకుడయ్యాడు. ఆయన ఇచ్చిన ఫీజు. సరే అదంతా ఎందుకు... నా ఆనందాన్ని వెదు క్కుంటూ ఆయనకోసం వెదుకుతున్నాను... ప్రతి శనివారం మధ్యాహ్నం ఆయన మంచి బట్టలు వేసుకుని తన బ్యాంకుకి ఫోన్ చేస్తుంటాడు... కాని తనెక్కడ ఉన్నది చెప్పడు... ఆడపిల్లకు పెళ్ళి చెయ్యడమన్నది ఒక చిత్రమైన పరీక్ష... దానిలో ఓటమి జీవితంలో ఘోరమైన పరాజయం... బీదరికం నేరంకాదు... కట్నాలని చట్టం నిషేధించవచ్చు కాని నిషేధాన్ని అమలు చెయ్యడం అసాధ్యం... ఈయన మారువేషం - బీదరికం - అభాగ్యులని ఆదుకోడానికే... మనిషిగా మనిషితో చెప్పిన గుండెలోతుల్లోని ఆంతరంగిక రహస్యం... సార్వజనీనమైన ప్రేమతో నవ్వులు పంచుతూ తిరిగే అతని ఆలోచనా సరళి నన్ను ముగ్ధుణ్ణి చేసింది"

బాబాయి ముఖంలో ఏదోతేజస్సు. కళ్లలో ఏదో ఆనందం.. అయన్ను చూస్తే విచిత్రమైన అనుభూతి కలుగుతుంది.

"నాన్నా! ఇంటికివెళదాం!"

"బాబాయ్.. నువ్వూ.."

"రావటానికేం అభ్యంతరంలేదు.. కాని నేనువస్తే ఆతరువాత వచ్చే పరిణామాలు ఆష్టేరుచికరంగా ఉండవేమోనని.."

పద! అనడానికి నాకు ధైర్యం చాలలేదు

"నాచరిత్ర తెలుసుకోవాలన్న ఉత్కంఠ నీలో ఎక్కువగా ఉందికదూ! డబ్బులు ప్రమేయం లేకుండా వృత్తినీ, ఉద్యోగాన్ని.. చేశాను. దీక్షా బద్ధమైన న్యాయవ్యవస్థ అంటే, ఒకవర్గానికీ, ఒకపక్షానికీ – లేకపోతే ఒకఅక్షర సముదాయానికీ కట్టుబడి ఉండాలంటే ఉండలేక పోయాను నా మనస్సాక్షి, నాఅంతరాత్మ ప్రేరేపించే మానవత్వానికి విలువనిచ్చాను.. కోరికలను తుంపుకోవడంలో ఆనందం ఉంది. ఇప్పుడున్నంత అర్ధవంతంగా ఇంతకు ముందెప్పుడూలేదు నాబ్రతుకు... పాపకు ఇంటిమీద మనసు పోయింది.. వెళ్లిరా! శాంతిరస్తు!"

– నేను వచ్చేస్తుంటే కనీసం ఆయన గమనించినట్టు లేదు..

బాబాయి గురించి నాఆలోచన తెగలేదు – నిజమే ఆయనమీద ఆపేక్షకంటె ఆయన చరిత్ర తెలుసుకోవాలనే ఉత్సుకతేనాలో మెండుగా ఉంది.

– మరుసటిరోజే మళ్లీవెళ్లాను.

"బాబాయ్ నువ్ నాతో రావాలి.."

"ఇప్పటికి ధైర్యంకుదిరిందా. పద!

మేము రిక్షాలో వస్తూవుంటే నావంక ప్రజలు వింతగా చూస్తున్నారు నేనుతలవంచు కున్నాను

"నీకూ రుచిగా ఉండడంలేదు చుశావా?" నేను ఆయోమయంగా చూశాను ఆయనవంక

స్నానంచేసి ఆయన పిండిన తడిధోవతితోనే భోజనానికి కూచున్నాడు మా ఆవిడ మౌనంగా వడ్డిస్తోంది.భోజనం అయిపోయింది. "పొడి దోవతి కట్టుకో బాబాయ్" నేనివ్వబోయాను.

బయటగదిలో కూచున్నాం. పాప బొమ్మలన్నిటినీ చూపిస్తోంది. నాఉద్యోగం అదిభోగట్టాలు చేస్తున్నాడు బాబాయి.

"ఆఫీసుకు వెళ్లవా?"

"ఈరోజు ఆదివారం!" అతను చిరునవ్వునవ్వడంతో నాకు ధైర్యంవచ్చింది. "బాబాయ్ నువ్‌మాతో... ఉండిపో.: నీకు పిల్లలంటే ఎంత ఇష్టమో నాకుతెలుసు..."

– "సన్యాసులకీ, సాధువులకీ మనకేం కొదవలేదు.. జోగీ రాసుకుంటే బూడిద రాలుతుంది..." మా ఆవిడ మా మాట్లాడుతోందని నాకు తెలియదు.. ఆమె మాటలు నాకేకాదు బాబాయికీ స్పష్టంగా వినిపించాయి.

"నీపేరేమిటిబ్బాయ్?" నన్నడిగాడు.

నేను తెల్లబోయి, తేరుకొని. చెప్పాను.

"పాపా! కలం ఇస్తావా ఒక్కసారి!" బాబాయి అడిగాడు.

సంచిలో నుంచి చెక్కుపుస్తకంతీసి బరబరా రాసి సంతకం 'అమ్మకియ్యి' అంటూ పాపచేతిలో ఉంచి మారుమాటాడకుండా మెట్లు దిగివెళ్లిపోయాడు.

ఆయనవెళ్ళినట్టు మా ఆవిడకు తెలియదేమో ఇంకా ఏవేవో అనేస్తోంది. నేను లోపలకు వెళ్ళి ఆమెకు పాప అందించిన చెక్కు వంక చూశాను.

"ఇదో బడాయి! చెక్కుట చెక్కు... అదే ఉంటే ఈ బికారి బ్రతుకెందుకు?"

నాకు ఒళ్ళు మండలేదు ... చెక్కు ఆమెచేతిలోనుంచి తీసుకుని బ్యాంకుకు పరిగెత్తాను... అంతడబ్బే! .. హైదరాబాద్‌కి మేనేజర్ ఫోన్‌చేశాడు.. అవతల మేనేజర్ నన్ను మాటాడమన్నాడట ఎవరితోనో! మా బ్యాంకు మేనేజర్ నాకు ఫోన్ అందించాడు

"చెక్కును అనుమానించనక్కరలేదు. ఆయన ఎక్కడ ఉన్నదీ వెంటనే తెలియచెయ్యండి.. ఆయనను మాటాడమని నేను బ్రతిమాలుతున్నానని చెప్పండి... ఆయన మాటాడక పోయినా..మా అమ్మాయి నిశ్చోసుకుందని ఆయన పేరు చెప్పుకుంటున్నామనీ చెప్పండి."

మరో అద్భుతమైన కథ వింటున్న అనుభూతి కలిగింది,

"మీపేరు? ఆయనకు చెప్పాలిగా .." నేనుఆత్రంగా అడిగాను లైన్‌కట్ అయిపోయింది...

నేను ఇంటికి రాకుండా వెళ్ళా బంగళా దగ్గరకు.. బాబాయి జాడలేదు రెండు రోజులు సెలవుపెట్టి వెదికాను. ప్రయోజనం లేక పోయింది. మా ఆవిడ కళ్ళవెంట నీళ్ళు ఆగకుండా వస్తునేఉన్నాయి... ఇప్పటికీ బాబాయిని తలుచుకున్నప్పుడల్లా.